
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
గురువారం 23 అక్టోబరు 2025





ముత్నూర్ దగ్గర పగిలిన పైప్ లైన్

వృథాగా 'భగీరథ' నీరు

ఇంద్రవెల్లి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ నీటి సరఫరా పథకం నిర్వహణ తీరు అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. పైపులైన్ల లీకేజీలతో మిషన్ భగీరథ నీరంతా రోడ్లపై వెళ్తున్నా.. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని ముత్నూర్ గ్రామ నుంచి గిన్నేరా గ్రామానికి వెళ్లే మార్గంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. ఇప్పటికైనా అధికారులు పైపులైన్ మరమ్మతు చేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరారు.



తలమడుగులో భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

ఘనంగా కొమురం భీం జయంతి

» పలుచోట్ల నివాళ్లర్పించిన ఆదివాసీలు

వివరాలు 7వ పేజీలో....



● జిల్లా సరిహద్దుల్లో ఉన్న బోరజ్ చెక్‌పోస్టును ఎత్తి వేస్తున్నట్లు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ



'సేవలు'.. బంద్

బోరజ్ అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు క్లోజ్

"రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో.. ఆర్టీఏ అధికారులు మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న అంతర్ రాష్ట్ర బోరజ్ చెక్‌పోస్టును పూర్తిగా ఎత్తివేశారు. దాదాపుగా నాలుగు దశాబ్దాలకు పైగా సేవలను అందించిన బోరజ్ చెకపోస్టు చరిత్ర ఇక పరిసమాప్తం అయ్యింది. బుధవారం సాయంత్రం 5గంటల నుంచి 44వ జాతీయ రహదారిపై ఉన్న బోరజ్ చెక్‌పోస్టు సేవలన్నీ నిలిచి పోయాయి. చెక్‌పోస్టు వద్ద ఉన్న కంప్యూటర్, ఫర్నిచర్, ఇతర భద్రత సామగ్రిని జిల్లా కార్యాలయానికి అధికారులు తరలించారు."

» అధికారికంగా బోరజ్ చెక్‌పోస్టు సేవల ఎత్తివేత
» ఇకపై పర్మిట్లు, మిగితా సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే..
» ఇకపై అంతటా ఆటోమెటిక్ నెంబర్ ప్లేట్ గుర్తింపు విధానం అమలు
» చెక్‌పోస్టు వద్ద ఆర్టీఏ బోర్డులు, బారీ కేడ్ల తొలగింపు
» పర్యవేక్షణ విధులకే పరిమితం కానున్న రవాణా శాఖ

ఆదిలాబాద్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాహన్ పథకంలో భాగంగా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన విధి విధానాలతో కూడిన జీవో 58ని ఆగస్టు 28న విడుదల చేసింది. ఇప్పటికే 'వన్ నేషన్-వన్ ట్యాక్స్'తో బస్సు సర్వీసులకు దేశవ్యాప్తంగా పర్మిట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అలాగే జీఎస్టీ విధానం అమల్లోకి రావడంతో రాష్ట్ర సరిహద్దుల వద్ద వాణిజ్య తనిఖీ కేంద్రాలను ఎత్తివేశారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలలో ఆర్టీఏ చెక్‌పోస్టులను ఎత్తివేసిన దాఖలాలు ఉన్నాయి. అయితే బోరజ్ చెక్‌పోస్టు అధికారుల పనితీరుపై ఎన్నో ఫిర్యాదులు, అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఇటీవల ఏసీబీ అధికారులు మెరుపుదాడులు చేసి కొంత అవినీతి సొమ్మును కూడా స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ చెక్‌పోస్టులో విధులు నిర్వహించేందుకు రవాణా శాఖ అధికారులు రాష్ట్ర స్థాయిలో పైరవీలు చేసి మరీ పోస్టింగులు దక్కించుకున్న దాఖలాలు ఉన్నాయి. బోరజ్ చెక్‌పోస్టును ఎత్తి వేయడంతో ఆర్టీఏ అధికారులు సొంతశాఖ విధులకే పరిమితం కానున్నారు. 44వ జాతీయ రహదారిపై ఉన్న బోరజ్ చెక్‌పోస్టు సేవలను పూర్తిగా

నిరంతర పర్యవేక్షణ

సరిహద్దుల్లో తనిఖీ కేంద్రాలను ఎత్తివేయడంతో రవాణా శాఖ అధికారులు ఇకపై నిరంతరంగా పర్యవేక్షణ చేయనున్నారు. ఇన్నాళ్లు బోరజ్ చెక్‌పోస్టులో నలుగురు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు, ఆరుగురు అసిస్టెంట్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు మొత్తం 10 మంది అధికారులు మరో 10 మంది కింది స్థాయి సిబ్బంది విధులు నిర్వహించారు. ఇకపై అధికారులంతా సొంత శాఖ విధులకే పరిమితం కానున్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా నిరంతరంగా పర్యవేక్షణ నిర్వహిస్తారు. ఆన్‌లైన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో అధికారుల పరిధిలో ఉన్న పన్ను బకాయిలు, రోడ్డు భద్రత, సంబంధిత నేరాలను అరికట్టడం, ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులను నిర్వహించాల్సి ఉంటుంది. వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన వివిధ రకాల బకాయిలను సకాలంలో చెల్లించే విధంగా అధికారులు పర్యవేక్షించనున్నారు. వివిధ రకాల విధులతో రవాణా శాఖ అధికారులు ప్రత్యేక బాధ్యతలను నిర్వహిస్తారు. అయితే అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిన అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఎత్తి వేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. కానీ మహారాష్ట్ర-జిల్లా సరిహద్దుల్లో ఉన్న బోరజ్ చెక్‌పోస్టు ఎత్తి వేయడంతో మహారాష్ట్ర నుంచి జిల్లాలోకి అక్రమ రవాణాకు అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

(తరువాయి 6వ పేజీలో....)



ఇచ్చోడలో విశ్రాంతి తీసుకుంటున్న గుస్సాడీలు



పార్డి(కే)లో పూజలు చేస్తున్న ఆదివాసీ మహిళలు

ముగింపు దశలో దండారీ ఉత్సవాలు

» ఆయా గూడెల్లో కొలంబడి ప్రత్యేక పూజలు
» ఇప్ప చెట్టు వద్ద ఆదివాసీల మొక్కులు

వివరాలు 7వ పేజీలో....



మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

రైతుల సమస్యలను పరిష్కరించరూ..!

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ విన్నవించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. సోయాబీన్ పంటను ప్రభుత్వమే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోరారు. రైతులు మార్కెట్‌లో తక్కువ ధరలకు అమ్మతున్నారని, ప్రస్తుతం రైతులు క్వింటాలుకు రూ.1200- రూ.1500 వరకు నష్టపోతున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు బెంగాల్ గ్రామ్ విత్తనాలను సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. పత్తి అమ్మకాలకు వచ్చే రైతులు గంటల కొద్దీ వేచిచూసే పరిస్థితి ఉందనీ, అందువల్ల మార్కెట్ యార్డ్ లో రైతులకు ఆహారం పంపిణీ చేయాలన్నారు.



శ్యామ్‌పూర్‌లో సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇంద్రవెల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తూ..

కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేయాలి

◆ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ◆ రూ.88 లక్షల వ్యయంతో డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయానికి శంకుస్థాపన

ఉట్నూర్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రూ.88 లక్షలతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణ పనులకు బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరితగతంగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులకు, అధికారులకు, ప్రజలకు సౌకర్యంగా ఉండడానికి ప్రభుత్వం కార్యాలయాల భవనాలు నిర్మిస్తుందన్నారు.

సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ ప్రారంభం

మండలంలోని షాంపూర్ రైతు వేదికలో సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జుపటేల్ ప్రారంభించారు. రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రైతులు పంటల రక్షణ కోసం, అధిక దిగుబడులకు మోతాదుకు మించి ఎరువులు సింహారక మందులు వాడడం వల్ల భూసారం కోల్పోయి నష్ట పోతున్నారని, సేంద్రియ ఎరువుల వాడకాన్ని చేపట్టాలని పలు సూచనలు చేశారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ఇంద్రవెల్లి: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలదేవితో కలిసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష్, మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం, తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

◆ కలెక్టర్ రాజర్షి షా ◆ కలెక్టరేట్‌లో ఆరోగ్య పాఠశాలల సమీక్ష సమావేశం

ఆదిలాబాద్ టౌన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యపరమైన అలవాట్లను కూడా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఆరోగ్య పాఠశాల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోందని, రక్తహీనత, ఐరన్ మాత్రల ప్రాధాన్యం వంటి అంశాలపై చైతన్యం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రతి నెల పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు కూడా ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 23 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని గుర్తించామని, వాటి నిర్మాణానికి ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరులు చేసినట్లు తెలిపారు. విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భీంసరి పాఠశాల ఉపాధ్యాయుడు నీలం వెంకట్ రచించిన ఇంగ్లీష్ కవితను విద్యార్థులు నేహ, ప్రణవి పఠించారు. విద్యార్థులు ఆరోగ్య పాఠశాల ద్వారా పొందిన ప్రయోజనాలను పాటలు, ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల ఇన్స్టాంట్ ఛాలెంజ్‌లో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు కలెక్టర్ నగదు పురస్కార ప్రొసీడింగ్ ఉత్తర్వులను అందజేశారు. టీజీఎంఎస్ జైనథ్, గుడిహత్నూర్ పాఠశాలలకు చెరో రూ.50,000, జడ్‌పీహెచ్ఎస్ పిప్పర్ వాడ పాఠశాలకు రూ.25,000, జడ్‌పీఎస్ఎస్ బోరిగాం పాఠశాలకు రూ.50,000, జడ్‌పీహెచ్ఎస్ రణదీవెనగర్ పాఠశాలకు రూ.75,000 చొప్పున నగదు పురస్కారాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్ అజయ్, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యాటకం పాత్ర కీలకం

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్): ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పర్యాటకంపై ఆసక్తి పెంపొందించేందుకు గత నెల 19వ తేదీన జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, ఉపోద్ఘాతం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బహుమతులు అందజేశారు.



విద్యార్థినికి బహుమతిని అందజేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యాటకం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రకృతి సౌందర్యం, జలపాతాలు, గిరిజన సంస్కృతి, చారిత్రక ప్రదేశాలు పర్యాటక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. విద్యార్థులు ఈ సంపదను తెలుసుకొని ప్రపంచానికి పరిచయం చేసే దిశగా ఆలోచించాలని తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, గైడ్ లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం ఇప్పించాలని మొర

ఉట్నూర్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ పరిధిలో పని చేస్తున్న కనీస వేతనం నెలకు రూ. 20వేలు ఇప్పించాలని రాష్ట్ర ఐకేపీ వీవోఏల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బొజ్జుపటేల్‌ను కోరారు. బుధవారం షాంపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరు కాగా మహిళలు, సభ్యులు వినతి పత్రం అందించి సమస్యలు వివరించారు. రాష్ట్రంలో 18వేల మంది వీఓఏలు పని చేస్తున్నారని వివరించారు. విషయం ఉన్నతాధికారులకు వివరిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శానాబాయ్, భారతి, జ్యోతి, తాజుద్దీన్, ఖాన్, రమణ, భారతి, జ్యోతి, తదితరులున్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఇచ్చోడ, అక్టోబరు, 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్‌ను పంచాయతీ కార్మికులు బుధవారం గ్రామ పంచాయితీ కార్యాలయ అవరణలో విడుదల చేశారు. ఈనెల 24, 25వ తేదీన మహబూబాబాద్ జిల్లా గార్లలో జరిగే సభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆశన్న పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, పీఎఫ్ సౌకర్యం తదితర వాటిని కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందులో రవి, అంజయ్య, రామక్క, ఆశన్న, లక్ష్మణ్, సాహెబ్‌రావ్, చిన్నక్క, గంగమ్మ, ఎల్లమ్మ, రాజేశ్వర్‌చ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

◆ ఎస్పీ అఖిల్ మహాజన్ ◆ బ్లడ్ బ్యాంక్‌కు 817 యూనిట్ల అందజేత ◆ జిల్లా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి భారీ ఎత్తున స్పందన లభించిందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్‌ల అధికారులు, సిబ్బంది, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అమరవీరుల జ్ఞాపకార్థం వారి సేవలను స్మరిస్తూ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 817 యూనిట్లను రిమ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా రక్తదానాన్ని చేసి సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. రక్తదానం చేసిన ప్రతీఒక్కరికి ఎస్పీ స్వయంగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈయేడు కూడా అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, పోలీసులు చేసిన త్యాగాలను జిల్లా ప్రజలకు సవివరంగా వివరించి పోలీసులు చేసే విధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్ రావు, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎస్పీలు జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, రిమ్స్ సిబ్బంది, ఎన్‌జీఓ నాయకులు, తదితరులున్నారు.



రక్తదానం చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీసులు



శిబిరంలో పెద్దసంఖ్యలో పాల్గొన్న సిబ్బంది, యువత

పట్టణంలో భారీ క్యాండిల్ ర్యాలీ

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్): పోలీసు అమరవీరులను స్మరిస్తూ చేపట్టిన ఫ్లాగ్ డే సందర్భంగా బుధవారం పట్టణంలోని కలెక్టర్ చౌరస్తాలో పోలీసు అధికారులు, రెండవ బెటాలియన్ అధికారుల సమన్వయంతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో ప్రతీఒక్క పోలీసు సిబ్బంది క్యాండిల్ చేత పట్టుకొని అంబేద్కర్ చౌరస్తా వరకు పాల్గొన్నారు. ప్రస్తుత జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే కారణమని గుర్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన అమరవీరుల చిత్రపటాల వద్ద క్యాండిల్ ర్యాలీని ముగించి నివాళులర్పించారు. ర్యాలీ ఆసాంతం అమరవీరులను స్మరిస్తూ, వారి త్యాగాలను స్మరిస్తూ, జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్.జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, రెండవ బెటాలియన్ సిబ్బంది అధికారులు, పట్టణ సీఐలు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది

సత్వరమే సోయా కొనుగోళ్లు చేపట్టాలి

● మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ● బోథ్‌లో రైతుల ధర్నా

బోథ్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రైతులు సోయాబీన్ పంట పండించి మార్కెట్లో ఆరబెట్టడం జరిగిందని, అయితే పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ఆస్కారం ఉందని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రైతులతో కలిసి బోథ్ బస్టాండ్‌లో ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజోన్నతో పాటు సోయా పంట రైతుల చేతికి వచ్చిందని, దీంతో రైతులు పంట విక్రయించేందుకు ఇబ్బందులు పడే ఆస్కారం ఉందన్నారు. తక్షణమే పంట కొనుగోలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక భారీ వర్షాల వల్ల పంటలు దిగుబడి తగ్గిందని, ప్రభుత్వం ఎకరానికి రూ.10వేలు నష్ట పరిహారం అందించాలన్నారు. ఇందులో శ్రీనివాస్ అల్లకొండ ప్రశాంత్, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు బొరన్న రైతు నాయకులు రమేష్‌రెడ్డి, చాంద్‌పాషా శ్రీధర్‌రెడ్డి తదితరులున్నారు. ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక సీఐ వెంకటేశ్వరరావుతో పాటు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులను రోడ్డు పక్కకు పంపడం జరిగింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగి పోయాయి.

ఆకస్మికంగా వర్షంతో అయోమయం

బోథ్: మండలంలో బుధవారం సాయంత్రం ఆకస్మికంగా వర్షం కురవడంతో అన్నదాతలు ఆందోళన చెందారు. సోయాబీన్, మొక్కజొన్న పంటను మార్కెట్ యార్డు ఆవరణలో ఆరబెట్టారు. ఆకస్మికంగా వర్షం కురవడంతో అష్టకష్టాలు పడ్డారు. పంట తడవకుండా పారీలు కప్పి ఉంచారు. పంటకు సరిపోయేంత పారీలు లేని రైతులు ఆవేదనకు గురయ్యారు.



రైతులతో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్ రావు



మాట్లాడుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి

సోయాబీన్ పంట కొనుగోలు చేపట్టేందుకు చర్యలు : మార్కెట్ చైర్మన్

బోథ్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పత్తి గింజలు కొనుగోలు చేయడం జరుగుతుందని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.గంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎకరానికి 12 క్వింటాళ్ల సోయాబీన్ పంట కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ విషమై మార్కెట్ అధికారితో పాటు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమాచారం అందించి కొనుగోలు జరిగేలా చూస్తామన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రారంభయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చంటి ఉన్నారు. అలాగే, అకాల వర్షాల వల్ల రైతులు తమ తమ చేలలో మార్కెట్ యార్డులో ఆరుబయట పండించిన మొక్కజొన్న సోయాబీన్ పంటను ఆరబెడుతున్నారని, అయితే అకాల వర్షాలతో పంట తడిసి పోయి రైతుల నష్టపోతున్నారని ఆత్మచైర్మన్ జి.రాజుయాదవ్ పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా ఇన్‌చార్జీ మంత్రి జూపల్లికృష్ణారావుతో బుధవారం ఫోన్లో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి బోథ్ ఆదిలాబాద్ రైతాంగానికి అవసరమై తార్పాలిన్లుల ఇప్పిస్తామని మంత్రి పేర్కొన్నట్లు ఆత్మచైర్మన్ తెలిపారు.

లారీ ఓనర్లకు కంది శ్రీనివాస రెడ్డి భరోసా

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : లారీ ఓనర్లకు తన అండదండలుంటాయని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి గారు అన్నారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని అన్నివేళలా అండగా ఉంటానని వారికి భరోసా నిచ్చారు. బుధవారం పట్టణంలోని జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా యాల్లోయాన్ని సందర్శించారు. ఆయనకు వారు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఎవరి బెదిరింపులకు భయపడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా మనందరి లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమేనన్నారు. దాంతో పాటు స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం కోసం కష్టపడి పని చేయలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.గిమ్మ సంతోష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, మునిగెల విఠల్, రఫిక్, రోహిత్ షిండే, షఖిల్, శరత్, నరేష్, సోమ ప్రశాంత్, తోఫిక్,అంజాద్, ఆదిలాబాద్ జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ ఫహీం ఖాద్రి, ప్రధాన కార్యదర్శి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

బ్లేడుతో బెదిరించి నగదు దోపిడీ

ఆదిలాబాద్(ఆదిలాబాద్ టౌన్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని ముగ్గురు బ్లేడుతో బెదిరించి రూ.7 వేలు దోచుకున్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. కేసుకు సంబంధించిన వివరాలను టూ టూ టౌన్ సీఐ నాగరాజు వెల్లడించారు. గుడిహత్నూర్‌లో సైకిళ్ల మరమ్మతులు చేసుకొని జీవించే షేక్ అహ్మద్ ఆదిలాబాద్ కు పనిపై మంగళవారం వచ్చాడు. తిరిగి రాత్రి తొమ్మిదిన్నర ప్రాంతంలో ఇంటికి వెళ్లటానికి ఆదిలాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉండగా గుర్తుతెలియని ముగ్గురు బ్లేడుతో బెదిరించి రూ.7వేలు దోచుకున్నారు. నిందితుల్లో ఇద్దరు మహిళలు అతనిని వెనుక నుంచి పట్టుకోగా ఒక దుండగుడు బ్లేడుతో మెడపై గాటు వేసి డబ్బులు లాక్కున్నాడన్నారు. కాగా ఆ సమయంలో బస్టాండ్‌లో ప్రయాణికులు సైతం ఎక్కువ మంది.ఉండగా సంఘటన ఎలా జరిగిందన్న విషయంపై స్పష్టత లేదు. కాగా బాధితుడు బుధవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని, ప్రయాణికులు ఉండే సమయంలో ఎలా దోపిడీ చేశారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

గాలికుంటు టీకాలను విధిగా ఇప్పించాలి

● డాక్టర్ రాథోడ్ జీవన్



ఉమ్రిలో పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

నేరడిగొండ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బందం గ్రామంలో మండల పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధికి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ తమ ఆధీనంలో ఉన్న పశువులన్నింటికీ తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని సూచించారు. ఇందులో వెటర్నరీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉట్నూర్: మండలంలో ఉమ్రి, ఎందా గ్రామాలలో పశు సంవర్ధక శాఖ అధికారులు బుధవారం గాలికుంటు వ్యాధి టీకాల శిబిరం నిర్వహించారు. పశువుల యజమానులు తమ తమ పశువులను తీసుకురాగా గాలికుంటు వ్యాధి ప్రబలకుండా ఉండడానికి పశువుల పుట్టికాలు ఇవ్వడం జరిగిందని వీఎల్‌ఓ లాల్‌శవ్ తెలిపారు. పశువులన్నింటికి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, ఆధార్ చెవిపోగు వేయించాలని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు నాగోరావ్, శశికాంత్, ప్రవీణ్, సాయి, మల్లేష్, వంశీ, గ్రామస్థులు భామన్ సాధిల్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను క్రమంతప్పకుండా పంపాలి



వడూర్‌లో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

బజార్ హత్నూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలు మెరుగు పడ్డాయని, విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని ప్రిన్సిపల్ సునీల్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల బృందం కొల్హారి గ్రామంలో బుధవారం కళాశాల విద్యార్థుల ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. విద్యార్థులు గైర్హాజరైతే వార్షిక పరీక్ష ఫీజుపై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సకల సౌకర్యాలు మెరుగు పడ్డాయన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారి వివరాలను ఈ సందర్భం తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను వారి తల్లి దండ్రులను కలిసి కళాశాలకు క్రమం తప్పకుండ పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుభాష్, జ్ఞానేశ్వర్, భీమేష్, అశోక్ రెడ్డి, అహ్మద్‌లు పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా కళాశాలకు పంపాలని అధ్యాపకులు అన్నారు. బుధవారం మండలంలోని వడూరు గ్రామంలో కళాశాలకు గైరాజరవుతున్న విద్యార్థుల ఇంటికి వెళ్లి వాళ్ళ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు కళాశాలకు రావడం వలన కళాశాలలో బోధించే పాఠ్యాంశాలు అర్థమవుతాయని చెడు వ్యసనాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు కళాశాలకు వెళుతున్నారా లేదా అనేది గమనించాలని కోరారు. ఇందులో నాగరావ్, అనిల్ కుమార్, పోతారెడ్డి, జనార్దన్, ప్రవీణ్. సురేష్‌లు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

నేరడిగొండ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎంపీడీఓ శేఖర్ పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామి సిబ్బందిని ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై, డబుల్ బెడ్రూంల నిర్మాణాలపై ఎంపీఓ, హౌసింగ్ ఏ.ఈ గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో పంచాయతీల వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో వసంత్ రావ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో శేఖర్

అన్ని దానాలకన్నా.. రక్తదానం గొప్పది

ఇంద్రవెల్లి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని బీజేపీ ఖానాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ ఆరేల్లి రాజలింగం అన్నారు. బుధవారం పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఇంద్రవెల్లి ఎస్సై ఇ.సాయన్న రక్త దాన శిబిరం ఉందని తెలుపగా ఖానాపూర్ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ ఆరేల్లి రాజలింగం, బీజేవైఎం మండల అధ్యక్షుడు ముండే సాయి నందన్, చొపడే పరమేశ్వర్ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు.

'సేవలు'.. బంద్

(5వ పేజీ తరువాయి...)

నిలిపి వేయడంతో వాహనదారులు ఇతర రాష్ట్రాలకు యథేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నారు.

ఆన్‌లైన్ అనుమతులు తప్పనిసరి

అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టును ఎత్తివేయడంతో ఇకపై ఆన్‌లైన్ అనుమతులు తప్పనిసరిగా మారాయి. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే వాహనదారులు పర్మిట్లు, ఇతర సేవలను ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందాల్సి ఉంటుంది. ముఖ్యంగా టెంపరరీ పర్మిట్, వాలంటరీ ట్యాక్స్, స్పెషల్ పర్మిట్‌లను రవాణా శాఖ అధికారులు జారీ చేస్తారు. ఇన్నాళ్లు అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల్లో అధికారులు ఈ సేవలను అందించారు. చెక్‌పోస్టును ఎత్తి వేయడంతో ఆన్‌లైన్‌లోనే పర్మిట్ అనుమతులు పొందాల్సి ఉంటుంది. దీని కోసం గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'డబ్లుడబ్లుడబ్లుడాట్ ట్రాన్స్‌పోర్టు డాట్ తెలంగాణ డాట్ గౌట్ ఇన్' ద్వారా రవాణా శాఖ అందించే సేవలన్నింటినీ పొందవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ సేవలపై వాహనదారులకు అధికారులు అవగాహన కూడా కల్పించారు. గత రెండు రోజులుగా బోరజ్ చెక్‌పోస్టు సేవలు నిలిచిపోయిన బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి అధికారికంగా సేవలను నిలిపి వేస్తున్నట్లు ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే ఆన్‌లైన్ సేవలపై వాహనదారులకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

అందుబాటులోకి ఆధునిక సేవలు

చెక్‌పోస్టు సేవలను పూర్తిగా నిలిపి వేస్తూ రవాణా శాఖ ఆధునిక టెక్నాలజీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.సరిహద్దులను దాటి వచ్చే వాహనాలను గుర్తించేందుకు ఆటోమెటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) విధానంతో ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నారు. సరిహద్దుల్లో ఆధునిక టెక్నాలజీ కలిగిన కెమెరాలను అమర్చి ఈమేజ్ ప్రాసెసింగ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించనున్నారు. వాహన నెంబర్ ప్లేట్ సహాయంతో ఇన్సూరెన్స్, ట్యాక్సీ, పర్మిట్ అన్నిరకాల సమాచారాన్ని అధికారులు సేకరిస్తారు. అలాగే ఈ-ఎన్‌ఫోర్స్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. దీంతో ఎన్‌ఐసీలకు మైగ్రేషన్ పూర్తయిన తర్వాత రవాణా శాఖ ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్‌ను ఎన్‌ఐసీ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానించనున్నారు. ఏదైనా వాహనం నిబంధనలను ఉల్లంగించి సరిహద్దులు దాటి వస్తే రవాణా శాఖ అధికారులు వెంటనే గుర్తించి 'హ్యాండ్ హెల్డ్' పరికరం ద్వారా నమోదు చేసి జరిమానాలు విధిస్తారు. మొత్తానికి రవాణా శాఖ కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకు రావడంతో మెరుగైన సేవలను అందించే అవకాశం కల్పిస్తుంది.

నార్నూర్‌లో ఆర్ఎస్ఎస్ సంబరాలు

నార్నూర్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): స్వయం సేవక్ సంఘ్ ఏర్పాటు చేసి వందేళ్ల పూర్తి అవడం సందర్భంగా మండల కేంద్రంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రాంత ప్రముఖ్ గోపి ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కేశవ్ బలిరాం హెవర్ ఈ సంస్థను ప్రారంభించారన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల పూర్తి చేసుకున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్‌కు దేశవ్యాప్తంగా 83 వేల శాఖలు ఉన్నాయని, లక్షల సంఖ్యలో వలంటీర్లు ఉన్నారన్నారు. హిందువుల్లో ఐక్యత, క్రమశిక్షణ, క్యారెక్టర్ నిర్మాణం ఉద్దేశంతో హెవర్ ఆ సంస్థను ప్రారంభించారన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పేరును ఓటింగ్ ద్వారా 1926లో ఫైనలైజ్ చేసినట్లుగా కొనియాడారు. కార్యక్రమంలో జ్ఞానోబా పుష్కర్, మహేందర్ చౌవాన్, విశాల్ కోటగిరి, ప్రకాష్ చలుర్కర్, గోవింద్ పాల్గొన్నారు.



నార్నూర్‌లోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తున్న వలంటీర్లు

పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



స్కూల్ బ్యాగులను పంపిణీ చేస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : పిల్లల అభివృద్ధి పురోగతికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని వరల్డ్ విజన్ మేనేజర్ బ్రహ్మాన్న అన్నారు. వడ్యాల్ గ్రామంలోని రైతు వేదిక నందు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లక్షా 15 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను 260 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లల అభివృద్ధి తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉందని, వారి విదా విషయంలో, రక్షణ విషయంలో, పౌష్టికాహారం విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వారితో తగిన సమయం కేటాయించాలని, తద్వారా వారి అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా బాలల పరిరక్షణ అధికారి మురళి మాట్లాడుతూ... ప్రభుత్వం పిల్లల సంక్షేమానికి అనేక చర్యలను తీసుకుంటుందని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిషన్ పథకం కింద తల్లిదండ్రులు, తల్లి కాని, తండ్రి మరణించిన పిల్లలకు నెలకు 4 వేల రూపాయల పెన్షన్‌ను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సమాజంలో బాల కార్మికులు లేకుండా చూడాలని, బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బాల బాలికలు వారి తల్లిదండ్రులు, సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజన్ కోఆర్డినేటర్ అరుణ్, వాలంటీర్లు సుమలత, నిఖిల్ రాజ్ కుమార్, తదితరులు పర్యవేక్షించారు.

కల్లాల వద్దే కుప్పలు

బాసర, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలు, వరదల వల్ల పంట నష్టంతో ఒక వైపు కుమిలిపోతున్న అన్నదాతలకు, మరోవైపు చేతికి వచ్చిన పంటను కొనుగోలు చేసే దిక్కు కరువైంది. 25 రోజులుగా కల్లాల వద్ద సోయా పంట కుప్పలు కుప్పలుగా ఆరబోసినా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. బాసర నుంచి భైంసా వరకు పాదయాత్ర చేసి రైతులు ప్రభుత్వాన్ని మొరపెట్టుకున్నా ఫలితం లేదు. పంట చేతికొచ్చినా మా శ్రమకు ఫలితం దక్కెదెప్పుడు..? అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, లేదంటే పంట దళారుల చేతుల్లోకి పోతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బాసర మండలంలో ఆరబోసిన సోయాబీన్

కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి

● ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్

కుంటాల, అక్టోబరు, 22 : (ఆంధ్రజ్యోతి) : రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కుంటాలలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేపట్టనున్న మొక్కజొన్న కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

రైతులు పండించిన సోయా పంటను ప్రభుత్వంతో కొనుగోలు చేయించాలని కోరుతూ బుధవారం మండలంలోని రైతులు ఎమ్మెల్యే రామరావు పటేల్‌కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రం కుంటాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యేకు పలువురు రైతులు వినతి పత్రం అందజేశారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కుంటాల మండలంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే రామరావు పటేల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, రమణ రావు, మండల కన్వీనర్ పసుల నవీన్, నాయకులు సొసైటి డైరెక్టర్‌లు, వెంగల్ రావు, భోగ గోవర్ధన్ ఉన్నారు.

కల్యాణ లక్ష్మీ ఆడపడుచులకు వరం



కుంటాలలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కుభీర్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ పథకం.. ఆడపడుచులకు వరం అని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపాటిల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 101 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భైంసా ఆత్మచైర్మన్ సిద్ధంవార్ వివేకానంద్, భైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌రావు పాటిల్, నాయకులు వడ్నం నాగేశ్వర్, ఏశాల దత్తు, తహసీల్దార్ శివరాజ్, నాయకులు తదితరులున్నారు.

శనగ విత్తనాల పంపిణీ

బాసర : మండల కేంద్రం బాసరలోని రైతువేదికలో బుధవారం రైతులకు ఎమ్మెల్యే పవార్ రామరావుపాటిల్ శనగ విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావుపాటిల్, బాసర మాజీ సర్పంచ్ రమేష్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్; బీజేపీ నాయకులు సుభాష్, రైతులున్నారు.

ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ (ఎన్ఎఫ్ఎస్, ఎన్ఎం)లో భాగంగా ప్రదర్శన క్షేత్రం కొరకు యాసంగి పంట కోసం సబ్సిడీపై శనగ ఎన్ బీఈజీ 47 వెరైటీ విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, తహసీల్దార్ శ్రీలత, ఏవో రచన, ఆర్ఐ నారాయణ పటేల్, ఏఈవోలు రాణి, రుషికేష్, ప్రవీణ్, సందేశ్, నాయకులు నర్సాగౌడ్, సతీష్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, టిఇ. రమేష్, జీవన్, సప్పటోళ్ల పోతన్న, ముత్యం రెడ్డి, మోహన్ యాదవ్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.



కుభీర్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

లోకేశ్వరం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ముథోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బుధవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేష్ బాబు, మాజీ సర్పంచ్ మెండే శ్రీధర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిన్నారావు, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, బద్దం గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ ఆధ్వర్యంలో కొమురం భీం జయంతి



లోకేశ్వరంలో కొమురం భీం జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం



మున్సిపల్ కార్యాలయం ఎదుట..

నిర్మల్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట, రిలయన్స్ స్మార్ట్ సూపర్ మార్కెట్ పక్కన ఉన్న కొమురం భీం విగ్రహాలకు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కొమురం భీం జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకగారి భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మామడ మండలంలోని పోతారం గ్రామంలో ఆదివాసి ఆరాధ్య దేవుడు భీమన్న ఆలయాలపై గిరిజనేతరుల పెత్తనా న్ని సహించేది లేదని, వెంటనే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోవర్దన్, రాజ్ గోండు సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు నైతం భీంరావు, జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకూరి శ్రీనివాస్, బొర్రభీమేష్, ఆత్రం రాజు, రామకృష్ణ, శ్రీనివాస్, భీమ్ రావు, పి. వెంకటేష్, నాగారావు, ఈశ్వర్, ఆత్రం అర్జున్, లింగాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కొమురం భీం జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తానూర్ : మండలంలోని ఝరి(బి) తండాలో బుధవారం గ్రామస్తులు ఆదివాసి సంఘం సభ్యులు కలిసి బుధవారం కొమురం భీం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈవో

ముథోల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గన్నోర, రువ్వి గ్రామాల్లో బుధవారం ఏఈవో రుషికేశ్ రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన కల్పించారు. పత్తి రైతులకు సీసీఐ అందించే మద్దతు ధరను పొందేందుకు కపాస్ కిసాన్ యాప్‌ను గురించి వివరించారు. ఈ యాప్‌లో రైతుల వివరాలు నమోదు చేసుకుంటేనే సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. పత్తి నాణ్యతను బట్టి క్వింటాల్‌కు రూ. 8,110 వరకు మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు తమ సమీప సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి విక్రయించి మద్దతు ధర పొందాలని, యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త క్రికెట్ అసోసియేషన్ అభినందనీయం

నిర్మల్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : కొత్తగా ఎన్నికైన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నాయకత్వంతో తెలంగాణకు కొత్త ఉత్సాహం తెచ్చిందని జిల్లా కోచ్ రామరాజు పత్రికా ప్రకటనలో అన్నారు. గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్‌గా డీకే అరుణ, అధ్యక్షుడిగా టీబీ పాటిల్ బాధ్యతలు చేపట్టడంతో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ పారదర్శకత విశ్వాసం నేత సమగ్రతతో ముందుకు సాగుతుందన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన



చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శ్రీకాంత్

సారంగాపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : సారంగాపూర్ పోలీస్టేషన్‌లో విద్యార్థులకు పోలీసుల అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎస్సై శ్రీకాంత్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో పోలీస్టేషన్‌లో విధులు నిర్వహించే విధానంతో పాటు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీనివాస్, ఆకాష్ రవిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ముథోల్ : మండల కేంద్రంలోని గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోలీసుల ప్రాథమిక విధులు, విభాగాలు గురించి అవగాహన కల్పించారు. సమాజంలో పోలీసుల పాత్ర, సత్సంబంధాలు, పోలీసులు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని ఎలా ఉపయోగించుకుంటున్నారు. పోలీసులు ప్రజలకు అందించే సేవలు, ఫేస్ రికగ్నైజేషన్, సీసీ టీవీకి సంబంధించిన పలు విభాగాలు ఉపయోగించి నేరాన్ని చేధించే విధానం, ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలను ఎలా అరికడతారో పోలీసులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తేజస్విని, రోహన్, శివాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


ఇచ్చోడ ముగింపు దండారీ సంబురాల్లో పాల్గొన్న గ్రామస్థులు


తలమడుగులో దండోరా ఆడుతున్న ఆదివాసీ మహిళలు


పార్డీ కేలో దండారి ముగింపు సందర్భంగా పూజలు చేస్తున్న ఆదివాసీలు

పలుచోట్ల ముగిసిన ఆదివాసీల దండారీ సంబురాలు

- నిరుత్సాహంలో ఆదివాసి గిరిజనులు
- సొంత డబ్బులతోనే పండుగ చేసుకున్న ఆదివాసులు
- ఆదిలాబాద్ డివిజన్‌లో 213 గుస్సాడీ బృందాలు
- గుస్సాడీ దండారీ ఉత్సవాలు కొలబొడితో ముగింపు

ఇంద్రవెల్లి/తలమడుగు/బోథ్/ఇచ్చోడ,ఆదిలాబాద్(బజార్‌హత్నూర్) ఆదిలాబాద్(సిరికొండ)అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గూడేల్లో గడిచిన పక్షం రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో అంబ రాన్నంటేలా నిర్వహించే గుస్సాడీ దండారి ఉత్సవాలు బుధవారం కొల బొడితో ముగిశాయి. ముందుగా ఆదివాసీలు ఏత్మాసూర్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుల దేవతలకు మొక్కుకున్నారు. దండారి బృందం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి దర్శనం ఇచ్చారు. దీంతో ఇంటి గృహిణి ఓ పల్లెంలో ధాన్యాలు, తోచిన నగదు ఉం చిన హారతిని వారికి అందజేశారు. వారు సంతోషంగా స్వీకరించి ఇంట్లో అందరూ బాగుండాలని, పాడిపంటలు సమృద్ధిగా పెంపొందాలని పాట లు పాడుతూ హారతి పూజలు నిర్వహించారు. అనంతరం ఆదివాసీలు ఇప్ప చెట్టు వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి ప్రదక్షిణలు చేశారు. గ్రామ సమీపంలో ఉన్న వాగుల్లో స్నానాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు, లక్కు గూడ గ్రామ పటేల్ కోరెంగ లక్కు పటేల్, గ్రామస్థులు పాల్గొన్నారు. తలమడుగులో భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాల పండుగలు పం డుగల్లో అతి ముఖ్యమైన పండుగ ఆదివాసుల గుస్సాడి పండుగ ఈపం డుగను మరింత ప్రోత్స హించి భావితరాలకు అందించాలని సంకల్పంతో గత బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి గుస్సాడి బృందానికి ప్రభుత్వం తరపున పది వేల రూపాయలను ప్రోత్సాహం కింద ఆర్థిక సాయం అందించారు. కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతసంవత్సరం గుస్సాడి బృందా లకు రూ.15 వేలను అందించినప్పటికీ ఈ సంవత్సరం దీపావళి పం డుగ ముగిసినప్పటికీ ఆదివాసి గిరిజన గుస్సాడి బృందాలకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం రాకపోవడంతో ఆదివాసి గిరిజనులు నిరుత్సాహంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ రోజున ఆదివాసి గిరిజనులకు ఐటిడిఏ అధికారులు ప్రతీ గుస్సాడీ బృందానికి రూ.15 వేల నగదును అందించే వారు. కాని ఈ సంవత్సరం పండుగ ముగిసిన ఇప్పటి వరకు అందించలేదు. ఆదిలాబాద్ డివిజన్‌లో దాదాపు 213 గుస్సాడి బృందాలు ఉన్నాయి. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి సం బంధిత శాఖ అధికారులకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. కాగాప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వచ్చిన రాకున్నా గుస్సాడీ పండుగను ఆదివాసులు తలో కొంత జమ చేసుకుని పండుగను జరుపుకున్నారు.ఇకనైనా ప్రభుత్వం దృష్టి సా ,దించి ఆదివాసీ గిరిజనులకు త్వరగా ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందిం చాలని ఆదివాసీ గిరిజనులు కోరుతున్నారు. బోథ్‌లో గతవారం రోజులుగా ఆదివాసీ గూడాల్లో కొనసాగిన దండారి పండుగ ఉత్సవాలు బుధవారం నాటికి కోళ్లబోడి కార్యక్రమంతో ముగిసి పోయింది. కార్యక్రమంలో మేస్రం భూమన్నపటేల్, అమృతరావు, దేవారి మహాజన్, మదన్, గంగారాం,సురేష్,పురుషోత్తం తదితరులున్నారు. ఇచ్చోడలో విశిష్టమైన గుస్సాడీ దండారీ ఉత్సవాలను ఆదివా సీలు సంస్కృతి,సంప్రదాయబద్ధంగా జరుపు కుంటారు. ఆదిలాబాద్(బజార్ హత్నూర్) వెలుగు ఎనిమిది రోజులుగా జరుగు తున్న దండారి ఉత్సవాలు నేటితో ముగిశాయి. బజార్హత్నూర్ మండలం లోని చింతల సాంగ్వి గ్రామానికి చెందిన ఆదివాసులు దండారి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిది రోజుల పాటు ఇతర ఆదివాసి గ్రామాలకు వెళ్లి తమ ఆరాధ్య దైవానికి సంప్రదాయంగా పూజలు చేసి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చచోయ్, గుస్సాడీ నృత్యాలతో సందడి చేశారు. దీపావళి అనంతరం ఉడాపెన్ దగ్గర గుస్సాడీ వేషాలను తీసివే శారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ బింరవ్,దేవరి భూమన్న, మహా జన్, హన్మంతు, సిడం. సుబష్, జగదీష్ జైతు, మహిళలు, యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆదిలాబాద్(సిరికొండలో ఆదివాసీ గిరిజను లు ఎంతో పవ్రితంగా జరుపుకునే దండారీ ఉత్సవాలు ముగిసాయి. కార్యక్రమంలో ఆయా గ్రామాల పటేల్ లు, సార్మేడీలు, మహాజన్‌లు, దేవరీలు, ఆదివాసీ గిరిజన మహిళలు యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ఇప్ప చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న ఆదివాసీలు



కమ్మేసిన పొగమంచు

ఆదిలాబాద్ పట్టణాన్ని బుధవారం ఉదయం పొగమంచు కమ్మే సింది. వేకువజా మున ప్రధాన కూడళ్లతో పాటు పట్టణ శివారులో పొగ మంచు కమ్మేయడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ముం దుకు వెళ్లేందుకు దారి కూడా కనిపించే వీలు లేకుండా పొగమంచు కమ్మే యడంతో జాగ్రత్తగా వాహ నాలు నడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక శీతా కాలం ప్రారంభంలోనే పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉండడం, రాను న్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని జనాలు చర్చించుకున్నారు.

- ఆదిలాబాద్‌టౌన్, ఆంధ్రజ్యోతి

పశువులకు వైద్యం అందని ద్రాక్ష


సాకెరలో టీకాలు వేస్తున్న సిబ్బంది

బోథ్,అక్టోబరు22(ఆంధ్రజ్యోతి):మండలంలో పశువైద్యశాలల నిర్వహణ అస్థవ్యస్థంగా మారింది.పశువైద్యసిబ్బంది పోస్టులుఖాళీగా ఉండడంతో పశువులకు వైద్యంఅందని ద్రాక్షగా మారింది.దీంతో రైతులు తమ పశువులను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

టీకాలు వేయడంలో సిబ్బంది

గతవారం రోజులుగా గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువైద్య అధికారులు ముందస్తు టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే అసలే అరకొర సిబ్బందితో పశువైద్యం కొనసాగుతుండగా అత్యవసర పరిస్థితుల్లో పశువులకు వైద్యం చేసేందుకుసిబ్బంది అందుబాటులో ఉండడం లేదు. దీంతో పశువైద్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు అంటున్నారు.

ఖాళీ పోస్టులకు తోడు సెలవుల్లో ఉద్యోగులు

బోథ్ సోనాల పశువుల ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది వివిధ కారణాల వల్ల సెలవుల్లో ఉన్నారు. అసలే ఉద్యోగుల ఖాళీలతో ఉన్న పశువైద్యం అత్యవసర సమయంలో దొరకడం లేదు. సోనాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు కొసి మెట్టి నరేందర్ అనే రైతు ఎదకు వచ్చిన ఆవును తీసుకొని ఆసుపత్రికి వచ్చాడు.

PUBLIC NOTICE

General public are hereby infommed that my client M/S Shriram finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower : AFROZ KHAN S/o. YOUSUF KHAN R/o, H.NO: 2-2-87/a/1, Khanapur, Masood Nagar, Adilabad. Property holder : SHAHENAZ BEGUM W/o. MD. WAHEED, D/o. Mohd Yousuf Khan R/o, H.NO: 2-2-87/A/1, Khanapur, Adilabad R/o, by mortgage of the schedule property mentioned below. The above propective loanee agreed to create first charge against property mentioned below in favour of my client company. if any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objection raised afterwards shall be deemed to be "Waived" and not binding on my clait company and my client shall proceed further for according above loan.

SCHEDULE

The House bearing M.P.L Door No. 2-4-1/E (old) & 2-2-87/A/1 (New), Total Measuring 1944 Sft = 216 Sq Yards = 180.06 Sq Mtrs. Out of Built up area 200 Sft R.C.C Roofed. PTIN No. 1094003367. Situated at Ward No.(2), Block No.(2), Locality Khanapur, Adilabad. Within the limits of Municipality Adilabad, within the jurisdiction of District, Sub-District and Registration District of Adilabad

Bounded by : **East:** House of Khusro, **West:** House of Ali Khan, **North:** House of Munni Begum, **South:** Road.

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500

శుభకరం కార్తీక మాసం

- శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసం
- ఉసిరి చెట్టు నీడన సామూహిక భోజనాలు
- ఘనంగా ఆకాశ దీపం మహోత్సవం

ముథోల్,అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం అంటే శివకేశవులకు ప్రీతికరమైన మాసం.విష్ణు దేవుడితో సమానమైన దేవుడు లేడు. గంగతో సమానమగు తీర్థం లేదని పెద్దలు చెబుతుంటారు. తెల్లవారు జామునే నిద్రలేవడం, ప్రవహిస్తున్నటువంటి నీళ్లలో స్నానం చేయడం, భోళా శంకరుడికి నిత్యం రుద్రాభిషేకం చేయడం, నుదుట విభూతిని మెడలో రుద్రాక్షాలను,తులసి పూసలను ధరించడం, ఉసిరిచెట్టు నీడలో వనభోజనాలు చేయడం ఇలా ఒకటేమిటి ఎన్నెన్నో సంప్రదాయాలు మూటగట్టుకొని తెచ్చింది పవిత్రమైన కార్తీక మాసం.

కార్తీక స్నానము

కార్తీకమాసంఅంతా తెల్లవారు జామున లేచి కృతిక నక్షత్రం అస్తమించేలోగానే నదిలోగాని, తటాఖీల్లో గాని అలాంటివి అందుబాటులో లేని వారు ఇంట్లోనే స్నానాల గదిలో అయినా సరే తల స్నానం చేయాలి. నియమంలో శివుడిని గాని, విష్ణువును గాని ధ్యానించడం, పూజించడం చేయాలి.

నిత్యం దీపారాధనలు

ఈ మాసంలో దీపారాధన చేయడం మహామైమానిత్యమైన వి.శివాలయంలో గాని ఇంట్లోనైనా సరేపాతఃకాలం సాయం కాలందీపారాధన చేయడం దైవానుగ్రహంలభ్యమయ్యే విధానం.

దీపం పరబ్రహ్మం

కార్తీక మాసంలో ముఖ్యంగా చెప్పుకోవలసినది దీపారాధన. ప్రతి రోజు రెండు పూటలా దీపాన్ని వెలిగించి భక్తితో భగవంతుడిని ప్రార్థిస్తారు. దీపాన్ని ఎలా వెలిగించాలనే దానిలోనూ నియమాలు ఉన్నాయి. ఇష్ట వచ్చినట్టు దీపారాధన చేయకూడదు. దానికి పురాణాల్లో ఒక విధానాన్ని నిర్దేశించారు. తెల్లవారు జామునే స్నానాదులు ముగించి (వీలైతే నదీ స్నానం శ్రేష్టం) సూర్యోదయం కంటే ముందే తులసి కోట ముందు దీపారాధన చేయాలి. ఇలా ఉదయాన్నే ఉంచిన దీపం విష్ణువుకు చెందుతుందని చెబుతారు. అదేవిధంగా సాయంత్రం సంధ్యా సమయంలో దీపాన్ని వెలిగించాలి. ఈ దీపం తులిసి మాతకు చెందుతుందని అంటారు. అసలు దీపారాధన చేసేది విష్ణువు కోసమే. ప్రతి నెలలోనూ విష్ణువుకు ఒక పేరు ఉంటుంది. కార్తీక మాసంలో దామోదరుడుగా పిలుస్తారు. విష్ణువు ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు యోగ నిద్రలోకి వెళ్లి, కార్తీక శుద్ధ ఏకాదశినాడు నిద్రలేస్తాడని అంటారు.

ధాత్రి పూజ...

ధాత్రిఅంటే ఉసిరిక ఉసిరికలక్ష్మీదేవికి ఆవాసమై ఎంతో ఇష్టమైనది.కార్తీక మాసంలో ఈఉసిరి వృక్షం కింద భోజనం చేయడంఎంతో అదృష్టమైందని పలువురు నమ్ముతారు.ఉసిరి వృక్షం మొదట్లో ధాత్రి దేవిని దామోదర స్వామిని పూజించి మధుల పదార్థాలను నిషేధించాలి.బంధుమిత్రులతో కిసి ఉసిరి చెట్టు ఉన్న వనంలోభోజనాలు చేయడం వనభోజనానికి ప్రసి ద్ధి.

కార్తీక మాసంలో అన్నదానం విశిష్టత

కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసంగా చెప్పబడుతుంది. ఈ మాసంలో నది స్నానం, దీపారాధన, జలపాతాలు విశేషమైన ఫలితాలను ఇస్తాయి. దాన ధర్మాల వలన పుణ్యము అంతకంతకు పెరుగుతూ పోతుంది. అందువలన ఈ మాసంలో ఎవరికి తోచినంతలో వా ళ్ల దాన ధర్మాలు చేస్తుంటారు. దానం అనేది అనేక రకాలుగా ఉంటుంది. చేసిన దానాన్ని బట్టి ఫలితం ఉంటుంది. సాధారణం గాదానాల్లో అన్నదానికి మించినది లేదంటారు. సమస్త దోషములను నశింపజేసి సకలశుభకా ర్యాలలో దైవకార్యాలలోనూ అన్న దా నికి ప్రాధా న్యతను ఇస్తుంటారు.

ముథోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామం లో గల శివాలయంలో మంగళవారం రాత్రి ఆకాశ దీపం మహోత్సవాన్ని ఘనంగా ప్రా రం భించారు. పూజారి బసవరాజు ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమా న్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. సూర్యు డు తులా రాశిలో ఉన్నప్పుడు దామోదరుడైన విష్ణుమూర్తి కోసం ఆకాశ దీపాన్ని వెలిగించాలని శాస్త్ర వచనం చెబుతోందన్నారు. కార్తీక మాసంలో సూర్యుడు అస్తమించిన తర్వాత శివాలయాల్లో, వైష్ణవాల యాల్లో ఆకాశ దీపం ఏర్పాటు చేసే సంప్రదాయం ఉందన్నారు. మట్టితో గాని, లోహంతో గాని చేసిన చిల్లులు ఉన్న ప్రమిదలో ఆవు నెయ్యితో గాని, నువ్వుల నూనెతో గాని ఆకాశదీపాన్ని వెలిగించి దీనిని ధ్వజ స్తంభానికి వేలాడదీస్తారని తెలిపారు. ఈ దీపకాంతులు హరిహరుల తేజస్సును ప్రసరింపజేస్తాయని భక్తులు విశ్వసిస్తారు. కార్తీక శుద్ధ పాడ్యమి నుంచి పితృ దేవతలు ఆకాశ మార్గంలో తమ తమ లోకాలకు ప్రయాణం చే స్తుంటా రని, ఈ దీపాల వెలుగు వారి ప్రయా ణాన్ని సులభతరం చేస్తుందని నమ్మకం. ఈ కార్యక మానికి భక్తులు పాల్గొని పూజలు చేశారు.


ఎడ్‌బిడ్‌లో శివాలయంలో పూజలు చేస్తున్న మహిళలు


కార్తీక దీపం


కార్తీక దీపాలను వెలిగించిన దృశ్యం


ఆకాశ దీపం వెలిగిస్తున్న దృశ్యం



సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in. ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) & (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, పరిపాలనా కార్యాలయం నం.24-బి, గాంధీనగర్, కుంబకోణం-612 001** మరియు శాఖ కార్యాలయలలో ఒకటి **ఇ.నం.5-186/2, ఇక్బాల్ అహ్మద్ నగర్, గ్రౌండ్ ఫ్లోర్, మంచిర్యాల, ఆదిలాబాద్- 504208, మంచిర్యాల శాఖ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేది నుండి **60 రోజుల్లోగా** ప్రకటనలో తెలిపిన మొత్తం **రూ.15,53,073/-** (రూపాయలు పదిహేను లక్షల యాభై మూడు వేల డెబ్బై మూడు మాత్రమే) లను నెలవారీ వాయిదాలతో **17.07.2025** నుండి దానిపై వడ్డీతో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు **నం.1) మెస్సర్స్ శ్రీ రామ యాడ్స్ అండ్ ఎంటర్‌ప్రైజెస్, షాప్ నం.32, కొత్త మునిసిపాలిటీ కాంప్లెక్స్, కొత్త పురపాలక సంఘం కార్యాలయం దగ్గర, మంచిర్యాల- 504208. నం.2) శ్రీ ఇ. శ్రీనివాస్, తండ్రి చంద్రయ్య, ఇ.నం.27-281/1, హమాలివాడ, భగత్ నగర్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా- 504208. నం.3) శ్రీమతి ఇ.రాజ్యలక్ష్మి, భర్త ఇ. శ్రీనివాస్, ఇ.నం.27-281/1, హమాలివాడ, భగత్ నగర్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా- 504208** లను తిరిగి చెల్లించమని కోరుతూ **21.07.2025** తేది గల డిమాండ్ ప్రకటన జారీ చేశారు.

పైన తెలిపిన చట్టబద్ధమైన ప్రకటన స్వీకరించిన మీదట కూడా సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో పైన పేర్లు కలిగిన రుణగ్రహీతలు విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 18 అక్టోబర్ 2025న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా పైన పేర్లు కలిగిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా పైన పేర్లు కలిగిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారాలైనా మొత్తం **రూ.15,99,838/-** (రూపాయలు పదిహేను లక్షల తొంబై తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది మాత్రమే) మరియు పూర్తి బకాయిలు చెల్లించునంతవరకు **29.09.2025** నుండి దానిపై వడ్డీని సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లించుటకు లోబడియుంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు కోరబడుతున్నారు.

మా బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన స్థిరాస్తి
షెడ్యూల్ -ఎ:
ఆస్తి-1: (శ్రీమతి ఇ. రాజ్యలక్ష్మి, ఇ. శ్రీనివాస్‌కు చెందిన ఆస్తి)
ఆదిలాబాద్ జిల్లా, మంచిర్యాల పురపాలక సంఘం పరిధిలో గర్మిల్ల శివారు, 135 చ.గల విస్తీర్ణంకు కోడ్ నం.83, సర్వే నం.319 వద్ద భవిష్యత్తులో దానిపై నిర్మించబోయే సూపర్ స్ట్రక్చర్ మరియు ప్రస్తుత సూపర్ స్ట్రక్చర్ మరియు స్థలం. సరిహద్దులు: తూర్పు: అర్శల ఓదేలు భూమి, పశ్చిమం: 15 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఎ. ధర్మయ్య ప్లాట్, దక్షిణం: చిత్త సీతారాం భూమి.

ప్రదేశం: మంచిర్యాల, తేది: **18.10.2025** అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

అక్రమంగా చొరబడి.. వ్యక్తులపై కేసు నమోదు

ఆదిలాబాద్‌టౌన్,అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని భుక్తాపూర్ కు చెందిన మహేందర్ సింగ్ రాజ్‌పుత్ దుకాణంలోకి అక్రమంగా చొరబడి దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసునమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. దుకాణంలోకి వస్తువులను చిందర వందరగా పడేయడంతో పాటు... ప్రశ్నించినందుకు దురుసుగా ప్రవర్తిం చారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

నిర్మల్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ సీఐ కృష్ణ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లపల్లి గ్రామానికి చెందిన ఆడెపు శ్రీను(44) కుటుంబ సమస్యలతో అతని భార్య అతన్ని వదిలి తన తల్లి ఇంటికి వెళ్లిపోయిందని తెలిపారు. దీంతో మనస్థాపంతో మద్యానికి బానిస అయ్యాడు. బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమంలో ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అస్తమాతో బాధపడుతూ ఒకరి ఆత్మహత్య

భైంసా రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుంసర గ్రామానికి చెందిన తలగే భుజంగరావు(75) ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంసర గ్రామానికి చెందిన తలగే భుజంగరావు కొన్ని సంవత్సరాల నుంచి ఆస్తమా వ్యాధితో బాధపడుతున్నాడు. ఎంత చికిత్స చేయించుకున్న కూడా వ్యాధి నయం కాలేదు. వ్యాధితో ప్రతిరోజు మానసికంగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది. బుధవారం ఉదయం ఇంటిలో ఎవరికి చెప్పకుండా వెళ్లి గ్రామానికి చెందిన పెద్దచెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడి కూతురు నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శంకర్ తెలిపారు.

గోవులకు పూజలు

భీంపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్పల్కోటి, నిపాని, భీంపూర్, ధనోరా, వాడగ్, అర్లి టి, అంతర్గవ్, గోమూత్రి, కరంజీ టి, గబ్డి గ్రామాలలో దీపావళి సందర్భంగా పశుపోషకులురైతులు గోమాతలకు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యాలు తినిపించారు. అనంతరం గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాల నడుమ గోమాతలను ఊరేగింపు నిర్వహించారు.

ఆదివాసీ విప్లవ పోరాట జ్వాల..కొమురం భీం

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు


కొమురం భీం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్


చింతల సాంగ్వి,శ్యామ్‌పూర్‌లో ..

నేరడిగొండ/బోథ్/ఆదిలాబాద్(బజార్‌హత్నూర్/ఉట్నూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం జయంతి సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు భూక్య జాన్సన్ నాయక్, గేల్లు శ్రీనివాస్ లతో కలిసి కొమురం భీం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన యోధుడు కొమురంభీం అన్నారు. అయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.

బోథ్‌లో నిజాం నిరంకుశ వైఖరి నిరసిస్తూ పోరాడిన గిరిజన వీరుడు కొమురంభీం జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా రాజ్ గోడ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పందరం శంకర్ మాట్లాడుతూ గిరిజనులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాజుగోండు సేవా సమితి ఉపాధ్యక్షుడు భోజన్న, డివిజన్ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కురిమిన రాజన్న, గౌరవ అధ్యక్షుడు గోపాల్‌కనక అమృతరావు, మండాడి మోహన్, రాము తదితరులున్నారు.

తలమడుగులో ఆదివాసుల హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేసిన ఆదివాసుల ముద్దుబిడ్డ కొమురంభీం జయంతి వేడుకలను బుధవారం తలమడుగు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ కొమరంభీం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసి గిరిజనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇందులో గ్రామ పటేల్ ధర్మ, మాజీ ఎంపీటీసీ చంటి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నేతుల గంగన్న, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు నీలగిరి అశోక్, నరేందర్, భీమ్రావు, ఆదివాసి సంఘా ల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బజార్ హత్నూర్ మండలంలోని చింతల సాంగ్విలో ఆదివాసీ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థులు కొమురం భీం జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గుస్సాడిలు, మహిళలు కలిసి కుంరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డప్పు వాయిద్యాలతో గుస్సాడి నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ యుత్ అధ్యక్షుడు డాం సుభాష్, పటేల్ భీం రావు, జగదీష్, మారుతి, లక్ష్మణ్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

శ్యామ్‌పూర్‌లో కొమురంభీం జయంతి

ఉట్నూర్: మండలంలోని షాంపూర్ గ్రామంలో గోండు వీరుడు కొమురంభీం జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. రైతు వేదిక ముందు కొమురంభీం చిత్రపటానికి ఎమ్మెల్యే బొజ్జుపటేల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జల్ జంగల్ జమీన్ కోసం, ఆదివాసీ గిరిజనుల హక్కుల ఓసం పోరాడి వీరమరణం పొందిన భీము అమరుడని అన్నారు. కొమురంభీం స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు తమ తమ హక్కుల సాధన కోసం శ్రమించాలన్నారు.


బోథ్‌లో భీం విగ్రహం వద్ద జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆదివాసీలు

CLASSIFIEDS

CHANGE OF NAME

I, MOHAMMED FURQAN KHAN (OLD NAME) R/O H.NO:1-4-162/26/3, ADARSH NAGAR, NIRMAL, T.S I HAVE CHANGED MY NAME AS MOHAMMED ZEESHAN KHAN (NEW NAME) S/O YASEEN KHAN

AJZ

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్
ప్రతి 4 లైన్లకు రూ.175/-
అదనపు లైన్‌కు రూ.45/- GST 5% Extra



పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966 77672



మద్యం దరఖాస్తులకు నేడు చివరి రోజు

నిర్మల్‌రూరల్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని 47 మద్యం దుకాణాలకు గురువారం చివరి తేదీ అని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ తెలిపారు. చివరి రోజు దరఖాస్తులు మరింత ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఏ ఇబ్బంది రాకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 949 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అక్టోబరు 27న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ పద్ధతిలో డ్రా ద్వారా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఆర్జీయూకేటీలో గందరగోళం



యూనివర్సిటీ ప్రధాన ప్రవేశ ద్వారం

బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూకేటీ)లో మరోసారి నియామక వివాదం చెలరేగింది. గతంలో వివిధ ఆరోపణలో సేవల నుంచి తొలగించిన ఓ అధికారికి అదే ఇంజనీరింగ్ విభాగంలో తిరిగి నియమించడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనులను ఏకపక్షంగా నిర్వహిస్తూ, అనవసర ఖర్చులు చేస్తున్నారన్న ఆరోపణలు వినినిస్తున్నాయి.

- తొలగించిన అధికారికి మళ్లీ కీలక బాధ్యతలు
- చక్రం తిప్పిన కాంట్రాక్టర్?
- ఇంజనీరింగ్ విభాగంలో అస్తవ్యస్తం

బాసర, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ అధికారి, వర్క్ ఆర్డర్ల విషయంలో కూడా అనాధికారికంగా ఆదేశాల ఇస్తున్నారని సిబ్బంది, వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఒక ఉద్యోగిని నియమించాలంటే నోటిఫికేషన్ తర్వాత ఇంటర్వ్యూ అనంతరం నియామకం ఉంటుంది. అత్యవసర పరిస్థితి ఉంటే ప్రాధాన్యత పోస్టులో అధికారి కావాలంటే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖ నుంచి డిప్యూటేషన్‌లో నియమించుకోవచ్చు. కాని నేరుగా ప్రైవేటు వ్యక్తిని ఆపై వివిధ కారణాలతో తొలగించిన చోటే సదరు ఉద్యోగిని తిరిగి నియమించాలంటే నిబంధనలు అడ్డు పడుతాయి. అలాంటిది పది సంవత్సరాల క్రితం తీవ్ర ఆరోపణల మధ్య తొలగించిన అధికారిని తిరిగి తీసుకురావడం వెనుక పెద్దచక్రం తిరిగినట్లు స్పష్టమవుతోంది. రాష్ట్రస్థాయిలో కీలకవ్యక్తులను, సాంకేతిక విద్యాశాఖ అధికారులను ప్రభావితం చేయించి, కాంట్రాక్టర్‌లు తమ పనులను అడ్డదారిలో నెరవేర్చుకోవడం కోసమే ఈ వివాదాల అధికారిని క్యాంపస్‌లోకి తిరిగి రప్పించినట్లు విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారి నియామకమే కాదు, ఆ అధికారిని అడ్డం పెట్టుకుని తమ కాంట్రాక్ట్ పనులను అడ్డదారిలో చక్కబెట్టుకునే ప్రణాళికల్లో భాగంగానే పట్టుబట్టి మరి ఆ అధికారిని నియమించినట్లు విమర్శలున్నాయి.

● సమాంతర అధికారం...

ఇంజనీరింగ్ సెక్షన్‌లో ప్రస్తుతము ఒకరు డీఈగా బాధ్యతలు నిర్వహిస్తూ, వర్క్స్ ఆర్డర్లను ధ్రువీకరించాల్సిన అధికారి ఉన్నప్పటికీ కొత్తగా మరో అధికారిని ఇలా నియమించడం మరింత వివాదాస్పదంగా మారడానికి కారణమైంది. కొత్తగా వచ్చిన అధికారి అనాధికారికంగా కొత్తపనుల గురించి ఆదేశాలు జారీ చేస్తుండడంతో గందరగోళం నెలకొంది. కొత్త అధికారి ఆదేశాల ఇచ్చినప్పటికీ మళ్లీ పాత అధికారి అది ధ్రువీకరిస్తేనే అధికారికంగా ఆ ఫైల్ ముందు కదులుతుంది. ఈ క్రమంలో ఎక్కడైనా పొరపాటు జరిగితే క్రమశిక్షణ చర్యలకు బలైపోతామోనని ఆ సెక్షన్‌లోని అధికారులు భయపడుతున్నట్లు చర్చ జరుగుతుంది. ఇలా ఒకరు వర్క్స్ ఆర్డర్ ఇవ్వడం మరొకరు ధృవీకరించడం పరిస్థితి యూనివర్సిటీలో సమాంతర అధికారం చెలాయిస్తున్నారనే వాదన వినిపిస్తుంది. తిరిగి వచ్చినప్పటి నుంచి సదరు అధికారి ఇంజనీరింగ్ సెక్షన్ పనుల్లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్నట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, అనవసమైన పనుల కోసం పెద్దఎత్తున ప్రజాధనాన్ని ఖర్చుచేస్తున్నారనేది ఆరోపణ.

● కుటుంబసభ్యులకు ఉద్యోగాలా?

వివాదాస్పద అధికారి తన కుటుంబసభ్యులను కూడా ఉద్యోగులుగా చేర్చుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అంతే కాదు నెలకు రూ.30 వేల వేతనంతో తిరిగి డ్యూటీలో ఎక్కిన సదరు అధికారి నెలలు తిరగకుండానే రూ.45వేల వేతనాన్ని పెంచుకున్నట్లు ఆరోపణలు వినిస్తున్నాయి. క్యాంపస్‌కి రాగానే అధికారి ఒక మంచి గెస్ట్‌హౌజ్ సైతం కేటాయించారు. పాత ఆరోపణలు కారణంగా తొలగించిన అధికారిని మళ్లీ నియమించుకోవడమే పెద్ద విమర్శలకు తావిస్తుండగా, తాజా ఆరోపణలు ఆర్జీయూకేటీలో ప్రతిష్టను దెబ్బతిసే విధంగా ఉన్నాయి. అత్యంత వివాదాస్పదంగా ఉన్న ఈ నియామకంపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది. ఈ విషయమై యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ గోవర్ధన్ దృష్టికి ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు.



ఆర్జీయూకేటీ క్యాంపస్



కుబీర్ మండల ప్రజలకు, రైతులకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు
కార్తీకమాస శుభాకాంక్షలు...
ఆంధ్రజ్యోతి దినపత్రికకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంజి ప్రసాద్
జిల్లా వ్యవసాయ అధికారి
సారిక
మండల వ్యవసాయ అధికారి
కుబీర్
చరణ్ ఏఈవో - కుభీర్ & కస్రా, హరీష్ ఏఈవో - హల్దా, ఆకాష్ ఏఈవో - నిగ్వా,
అశ్విని ఏఈవో - పార్డి (బి), నారాయణ ఏఈవో - సొనారి, జగదీష్ ఏఈవో - డొడర్న,
మహేష్ ఏఈవో - మాలేగాం

బెల్‌తరోడా చెక్‌పోస్టు మూసివేత

తానూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బేలతరోడా గ్రామ సరిహద్దులో గల అంతరాష్ట్ర చెక్‌పోస్టును బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మూసివేసినట్లుగా అధికారులు తెలిపారు. బోర్డులు, కంప్యూటర్ సామాగ్రిని నిర్మల్ డీటీవో కార్యాలయానికి తరలిస్తున్నట్లుగా తెలిపారు.



చెక్‌పోస్ట్ వద్ద బోర్డులను తొలగిస్తున్న దృశ్యం

తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన



తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ అభిలాష

నిర్మల్‌రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ దాడులు



నిర్మల్ ఆర్టీవో కార్యాలయం

సారంగాపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : సారంగాపూర్ మండలం చించోలి(బి)సమీపంలోని నిర్మల్ ఆర్‌టీవో కార్యాలయంపై బుధవారం ఏసీబీ తనిఖీల్లో భాగంగా ఏసీబీ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 1.45 గంటల సమయం నుంచి 3గంటల ప్రాంతం వరకు సుమారు 2 గంటల పాటు ఈ దాడులు కొనసాగాయి. దాడుల్లో ఎలాంటి అక్రమాలు బయటపడనట్లు సమాచారం. జిల్లా అధికారి దీపావళి పండగ నేపథ్యంలో సెలవుపై ఉన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దాడుల నేపథ్యంలో లభించిన వివరాల సమాచారాన్ని ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. కాగా ప్రైవేటు ఏజెంట్లు ఎవరు ఆర్డీవో కార్యాలయం వద్దకు రాకపోవడం కొసమెరుపు.

ఇందిరా మహిళా శక్తి భవనాన్ని పూర్తిచేయండి

- కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ మండలంలోని నాగనాయిపేట్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ... భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణపనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాప్‌లను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు. భవన నిర్మాణం నాణ్యతవంతంగా, సమయానికి పూర్తికావాలని, సరిపడినంత మంది కూలీల ను నియమించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణపనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యతవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశల వారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారాం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు, ఎంపీడీవో గజానన్, హౌసింగ్, అధికారులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ మహిళా శక్తి భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

ఆర్టీసీలో క్షేమంగా గమ్యం చేరండి

- డిపో మేనేజర్ పండరి

నిర్మల్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండి క్షేమంగా గమ్యం చేరండి అని డిపో మేనేజర్ కే. పండరి అన్నారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్‌లో ప్రతి బస్సులోని కండక్టర్, డ్రైవర్ ప్రయాణికులకు స్వాగతం పలుకుతూ ధన్యవాదాలు తెలుపుతూ పరిచయం చేసుకుంటూ వారి విధులు నిర్వహిస్తున్నారని డిపో మేనేజర్ కే. పండరి తెలిపారు. బస్సులో ప్రయాణికులందరికీ వచ్చిన తర్వాత కండక్టర్, డ్రైవర్ ప్రయాణికుల ముందుకు వెళ్లి నమస్కారములు నా పేరు తాళ్ల అశ్విని, నేను ఈ బస్సు కండక్టర్‌ను, టీజీ ఎస్ఆర్‌టీసీ నిర్మల్ డిపో. మా డ్రైవర్ పేరు భూమన్న ఈ బస్సు నిర్మల్ నుంచి మంచిర్యాల వెళ్తుంది. ఈ బస్సు నిర్మల్ నుంచి మంచిర్యాల వెళ్లడానికి దాదాపు 04:30 నిమిషాలు పడుతుంది. మిమ్మల్ని మీ గమ్యస్థానాలకు చేరవలసిన బాధ్యత మాది. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదమని అన్నారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణించినందుకు ధన్యవాదములు అని తెలిపారు.



బస్సులో మాట్లాడుతున్న కండక్టర్, డ్రైవర్

విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారు

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్
- బిల్లులు రావడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హాస్టల్ వార్డెన్‌కు పరామర్శ

ఖానాపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రికి మద్యం శాఖపై ఉన్న ఆసక్తి విద్యాశాఖపై లేకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిపోతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్‌లు విమర్శించారు. ఇటీవల హాస్టల్‌లో విద్యార్థుల కోసం పెట్టిన ఖర్చుల తాలూకు బిల్లులు రాకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఖానాపూర్‌కు చెందిన బాలాసంకుల రాజ్‌గోపాల్ రావును బుధవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా బాలాసంకుల రాజ్ గోపాల్ రావుకు నాలుగు నెలలుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను అడిగి తెలుసుకున్నారు. దీంతో రాజగోపాల్ రావు మాట్లాడుతూ... తాను మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట్‌లోని సోషల్ వెల్ఫేర్‌హాస్టల్ (బాలుర)లో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు, తనకు ప్రభుత్వం నుంచి ఎనిమిది లక్షల రూపాయల బిల్లులు, ప్రొసిడింగ్స్ రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు భరించలేక రాజ్‌గోపాల్ రావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు నాయకులకు వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... సీఎం రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. మధ్యాహ్నబోజన పథకం కూడా దయనీయ పరిస్థితుల్లో ఉందన్నారు. వారెన్లు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ సిబ్బందికి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని రఘునాథ్, రితేష్ రాథోడ్‌లు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షుడు కీర్తిమనోజ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



బాధిత వార్డెన్‌తో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

సందడిగా ఓపెన్‌హౌస్



విద్యార్థులకు ఆయుధాల గురించి వివరిస్తున్న అదనపు ఎస్పీ



విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రాజేష్ మీనా

నిర్మల్ రూరల్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు బుధవారం నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్ ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వారికి పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, సైబర్ నేరాల గురించి, గంజాయి వాడకంతో కలిగే అనర్థాలు, పోలీస్ విధులు, షీటీమ్, భరోసా, సెక్యూరిటీ, యాంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేసే ప్రతి సిబ్బంది విధులు, బాధితులు పోలీస్‌స్టేషన్‌కు ఎలా ఫిర్యాదు ఇవ్వాలి, ఆ ఫిర్యాదు తర్వాత ఏ శాఖ ఎలా విచారణ జరుపుతుందన్న అంశాలను విద్యార్థులకు వివరించారు. కొన్ని పరికరాల పనితీరును ప్రాక్టికల్‌గా చూపించారు. డయల్ 100 విధానం గురించి, బాధితులు కాల్‌చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారన్న విషయాలను కూడా క్లుప్తంగా వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ఆయుధాల వినియోగం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాజేష్ మీనా విద్యార్థులకు ఆయుధా లు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధా న్యం, డాగ్‌స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు భద్రత నిబంధనలు, సైబర్ నేరాల అవగాహన అంశాలను వివరిస్తూ మార్గదర్శనం చేశారు. పోలీసులు ఉపయోగించే ఆయుధాలు - ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9ఎంఎం పిస్టల్ - అలాగే బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ కిట్లు, గంజా యి, ఇతర మత్తు పదార్థాల నిరోధక పరికరాలు, డాగ్ స్క్వాడ్, సైబర్ క్రైమ్ తదితర స్టాళ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికల రక్షణకు ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, గంజాయి, డ్రగ్స్ ప్రమాదాలు, డయల్ 100, సైబ ర్‌నేరం ఫిర్యాదు నెంబర్ 1930 వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రూరల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐ రమేష్, ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది, అధ్యాపకులు రమే ష్, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి ఒకరి మృతి

ఖానాపూర్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : బతుకుదెరువు కోసం పనివెతుక్కుంటూ బంధువుల ఇంటికి వచ్చిన ఓ వ్యక్తి నిండు ప్రాణాలను ఓ పంట చేనుకు ప్రమాదకరంగా అమర్చిన విద్యుత్ తీగలు బలిగొన్న ఘటన ఖానాపూర్ మండలంలో బీర్నందిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... నార్నూర్ మండలం నాగల కొండ పంచాయతీ పరిధి దేవారిగూడ గ్రామానికి చెందిన గజానంద్(30) తన భార్య యమున, ముగ్గురు పిల్లలతో కలిసి పని వెతుక్కుంటూ ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామ పంచాయతీ పరిధిలోని తుమ్మగూడెంకు 20 రోజుల క్రితం వచ్చారు. 20 రోజులుగా తుమ్మగూడెంలోనే ఉంటూ కూలి పనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మంగళవారం దండారి ఉత్సవాలను చూసేందుకు గజానంద్ భార్య యమున తన పిల్లలను తీసుకుని గంగాపూర్ గ్రామానికి వెళ్లింది. తిరిగి రాత్రి ఇంటికి వచ్చి చూడగా తన భర్త కనిపించకపోవడంతో గ్రామస్థులతో కలిసి వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో బుధవారం ఉదయం సైతం వెతకడంతో గ్రామ శివారులోని ఓ పంట పొలంలో గజానంద్ విగతజీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. సదరు పొలం సమీపంలో నీటి కుంట ఉండటంతో చేపలు పట్టేందుకు వెళ్లిన గజానంద్ తిరిగి వచ్చే క్రమంలో ఆ పొలానికి ప్రమాదకరంగా అమర్చిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు పోలీసులు, స్థానికులు చెబుతున్నారు. ఘటన స్థలాన్ని ఖానాపూర్ సీఐ అజయ్ కుమార్, ఎస్సై రాహుల్ గైక్వాడ్‌లు సందర్శించారు. జరిగిన ఘటనపై బాధితుల నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎటువంటి ఫిర్యాదు అందకపోవడంతో కేసు నమోదు చేయలేదని సీఐ అజయ్ కుమార్ తెలిపారు. పంటకు ప్రమాదకరంగా విద్యుత్ తీగలను అమర్చిన కౌలు రైతుతో పాటు సంబంధిత భూ యజమానిపై సైతం చర్యలు తీసుకోవాలని మృతిని బంధువులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు. గజానంద్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



బీర్నంది శివారులో వరి పొలంకు అమర్చిన విద్యుత్ కంచె వద్ద గజానంద్ మృతదేహం